# "భోగి మంటలు"

—బి. విద్యాసాగర్

మళ్ళి సంక్రాంతిపండుగ వచ్చింది

పండుగకు ముందు ఆంధ్రప్రాంతంలోని గ్రామాలలో భోగి మంటలు వేస్తారు తెలంగాణలో గాలి పటాలు యెగురవేస్తారు పిల్లలు, యువకులు, అయితే, ఈసారి సంక్రాంతి, మన రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులలో జరుగుతున్నది. ఆంధ్రప్రాంతంలో, ముల్కీ నిబంధనలు రద్దుచేయాలనీ, లేదా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం యేర్పాటు చేయాలనీ కోరుతూ ఆందోళన చెలరేగి, గ్రామాలలోనూ, పట్టణాలలోనూ మంటలా వ్యాపించింది ఇవే భోగి మంటలు! భాగ్యనగరంలో నాయకులు, కేంద్ర నాయకులు, వొకరి ఆలోచనతో వొకరికి సంబంధం లేకుండా, వొక యేకాభిప్రాయం లేకుండా, తాము చెప్పేదే వేదమని భావిస్తూ ఆకాశంలోకి గాలిపటాలు యెగురవేస్తున్నారు. కొన్ని గాలి పటాలు పడిపోయినాయి ఇంకా కొన్ని యెగురుతున్నాయి అంతా గందరగోళంగావుంది. తెగిపోతున్న గాలిపటంక్రింద పడకుండాపట్టుకుని, మరొకదారంకట్టి యెగురవేయాలని ప్రయత్నాలుసాగుతున్నాయి. ఏమయినా వుభయప్రాంతాలప్రజలు మనశ్శాంతి లేకుండా కాలక్షేపం చేస్తున్నారు,

ఆనందరావు వొక ప్రభుత్వకార్యాలయంలో గెజిటెడ్ ఆఫీసర్ అతను బజారులో సరుకులు తీసుకురావడానికి వుదయం స్నానం చేసి బయలుదేరాడు. వాళ్ళ అబ్బాయి మధు "నాన్నా! నాకు వొక గాలి పటం కావాలి నాన్నా! కొనిపెడతవా!" అని అడిగాడు

"అలాగే! ఈ పావలా తీసుకుని కొనుక్కో!... జాగ్రత్త! రోడ్డు మీదకు వెళ్ళి యెగురవేయమాకు! మన డాబామీదకు వెళ్ళి యెగురవేసుకో!"

"అలాగే! నాకు ఆమాత్రం తెలియదా!" అన్నాడు.

ఆనందరావు బజారుకు వెళ్ళాడు గోడలమీద 'ఆంధ్ర గో బాక్! ఆంధ్రులంతా తక్షణం వెళ్ళిపోవాలి' అని కొన్ని గోడలమీద వ్రాసి వుండటంచూశాడు. బహుశ యివి 1969 లో వ్రాసినవి కాబోలునను కున్నాడు. కానిఆలోచిస్తే ఆనాడు వ్రాసినవి సున్నం కొట్టినప్పుడు పోయివుంటాయని, యివి ఈమధ్య వ్రాసినవని గ్రహించాడు. ముల్కీ రూల్సు మూలంగా గొడవలు యెక్కువవుతున్నాయే అని బాధపడ్డాడు. కొన్ని బస్సులమీదకూడా ఈ నినాదాలు చూశాడు. ఏమిటి ఈ లోకంతీరు! ఇద్దరు తెలుగువాళ్లాడే వివిధప్రాంతాల వారిమధ్య యేమిటీ విభేదాలు! అని బాధపడ్డాడు.

ఆరోజు మామూలుగా భోజనం చేసి ఆఫీసుకు వెళ్ళాడు. ఈ సట్టణంలో ఆందోళన యెక్కువయింది అందువలన ఆంధ్రులను తక్షణం తరిమేయాలనేతీర్మానాలు... [read: తరిమేయాలనేతీ ప్రవాదులుబయలు] దేరారు. ఆవేళ ఆఫీసుకు వెళ్ళేటప్పటికి, ఆఫీసులో కొందరు ఆనందరావును హేళనగా మాట్లాడారు కొందరు తక్షణం వెళ్ళిపొమ్మని బెదిరించారు. ఆనందరావు ఆ పరిస్థితులలో అక్కడవుండటం శ్రేయస్కరంకాదని భావించి, వెంటనే వొకనెలరోజులు శెలవుపెట్టి, తన స్వగ్రామానికి వెళ్ళడం మంచిదని నిశ్చయించుకుని వెంటనే శెలవు పెట్టాడు, వరంగల్ లో చదువుకుంటున్న అతని తమ్ముడు కూడా స్వగ్రామం వెళ్తున్నట్లు ఉత్తరం వ్రాశాడు.

[తరవాయి 19వ పుటలో ]

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
ఉజ్జీవన
మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మొహిదీపట్నం
హైదరాబాదు-28

[11వ పుట తరువాయి]

ఆరోజు సాయంత్రం యింటికివచ్చేటప్పటికి, మధు తనగాలిపటం ఎలక్ట్రిక్ స్తంభానికి చిక్కుకుని తెగిపోయిందని, మరోక గాలిపటంకొని పెట్టమనిఅడిగాడు. ఆనందరావు అసలే విసుగ్గా వున్నాడు. కొడుకు ఆమాట అనేటప్పటికి వొళ్ళు మండి "పోతే పోయిందిలేరా! వెధవ గాలిపటం!" అని కేక వేసి, భార్యను పిలిచి, తను నెలరోజులు శలవు పెట్టానని స్వగ్రామం వెళ్ళడానికి ప్రయాణానికి అని యేర్పాట్లు చేసుకోమనిచెప్పాడు.

"ఏమిటండీ! హఠాత్తుగా ఈ ప్రయాణం!" అంది భార్య.

"నాకు తెలియను ఇక్కడ ఈ ముల్కీ గొడవలు యెక్కువవుతున్నాయి. ఈ సమస్య తేలేంతవరకూ మనకు మనశ్శాంతి వుండదు అందుకే శలవు పెట్టాను. రేపురాత్రి వెళ్దాము అన్ని విషయాలు నీకు తీరిగ్గా చెపుతాను" అన్నాడు, ఆనందరావు. అతను పేరుకు ఆనందరావు అయినా మనశ్శాంతి కోల్పోయాడు. ఆనందం నశించి, నిరాశ, నిస్పృహా ఆవరించాయి తాను ఆంధ్ర ప్రాంతానికి బదిలీచేయించుకుంటే మంచిదని భావించాడు,

రాష్ట్రంఅంతటా ఆందోళన యెక్కువయింది. ఆంధ్ర మంత్రులు పది మంది రాజీనామా చేశారు ఒక మంత్రి మరణించారు. పోలీసు కాల్పులలో వివిధ పట్టణాలలో చాలామందిమరణించారు రైల్వే స్టేషన్లు తగులబెట్టారు, రైళ్ళ రాకపోకలు ఆగిపోయినాయి. ప్రభుత్వ కార్యాలయంపై దాడిచేసి ఆంధ్రపతాకను యెగురవేశారు, కొందరు నాయకులను అరెస్టుచేశారు. వుద్యోగులను సస్పెండుచేశారు. ఇలా ఆందోళన మంటలా వ్యాపించి భోగిమంటలు అయినాయి కానీ కేంద్ర నాయకులు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయకుండా, తమ అభిప్రాయాలను మార్చుకోకుండా, తమ సూచనలను గాలిపటాలులాగా వదులుతున్నారు కొన్ని గాలిపటాలు పడిపోయినాయి కొన్ని యింకా యెగురుతున్నాయి ★

---

[9వ పుట తరువాయి]

### సామాన్యమైన చికిత్స

ఈ చికిత్స అతిసామాన్యమైనది, రోగి కన్ను ముందు వెలుగు నిచ్చే విద్యుద్దీపాల నుంచుతారు. ఒక్కొక్కసారి 20 సెకనుల కాలంపాటు మూడుమూర్లు, మధ్య మధ్య 10 సెకనుల విరామంతో అవి వెలిగించబడుతూంటాయి. ఇలాంటిచికిత్సను రెండు సంవత్సరాల పసిబిడ్డసైతం తట్టుకోగలదు. పెద్దవాళ్ళకుగూడా యీ చికిత్స చేయవచ్చు. ఇలా 20, 30 సార్లు చికిత్సచేస్తే 40 శాతం మంది రోగులలో మెదడు వెలుపల యేర్పడిన ప్రతిబంధకాన్ని తొలగించవచ్చు.

ఈ దశ తర్వాత ఆపరేషన్ చేయాల్సివుంటుంది. పిదప 5 నుండి 10 శాతం మంది రోగులకు మెల్ల కన్నుపోయి, సాధారణస్థితికి వచ్చి రెండుకన్నులతోనూ చూడగలుగుతారు. అయితే మిగిలిన వారి సంగతేమిటి?

ఆ తదుపరి ప్రయోగశాలలో సినాప్టోఫోర్ అను ప్రత్యేక సాధనంతో వరుసగా కంటికి చికిత్స చేసే రోగులు బాగా చూడగలుగుతారు. డాక్టర్ అవేతిసోవ్ పద్ధతిరోగులలో మూడవవంతు మందికి చూపును ప్రసాదిస్తుంది. ఇదియింతకుపూర్వం నయం చేయబడుతున్న వారిసంఖ్య కన్న రెట్టింపన్నమాట. మిగిలిన వారి దృష్టిని, చివరిరోగి వరకూ, సరిచేస్తుంది.

అనేక సోవియట్ ఆరోగ్య సంస్థలు, ప్రొఫెసర్ అవేతిసోవ్ పద్ధతిని అనుసరించడం ద్వారా స్ట్రాబిస్మస్ చికిత్సకై ప్రత్యేక శాఖల నేర్పరచాయి.

శుభవార్త



శరీరములో ఏభాగంలోనైనా వేరేదైనా ఎన్నాళ్ళనుండి బాధపడుతున్నా, అన్ని మొండివ్యాధులకు నాడీ ప్రవీణులు డాక్టర్ ఎస్ ఎస్ రావుకు తెలుపండి. మీ సమీపపట్టణపు క్యాంపు తేదీకొరకు వ్రాయండి

రావూస్ ప్రొడక్ట్సు
హైదరాబాదు-4 ఫోన్ : 88498

